తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
10 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :



## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు

# పటిష్ట బందోబస్తు

### సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

- బందోబస్తు నిర్వహణకు 1250 మంది పోలీస్ సిబ్బంది
- ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి
- ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి
- ఓటర్లను ప్రలోభాలకు గురిచేయవద్దు
- ప్రత్యేక బృందాలతో పటిష్ట నిఘా

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఈ నెల 11న సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, తిరుమలగిరి, కోదాడ, హుజూర్ నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలకు జరగనున్న రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకుందని, ఎన్నికలను ఇతర శాఖల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ



మిగతా 3లో

## గెలుపు పై ఎవరికి వారిదే ధీమా..!!



మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా దేవరకొండ పట్టణంలోని అన్ని పార్టీల అభ్యర్థులు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆరు గ్యారంటీలు,సంక్షేమ పథకాలే తమను గెలిస్తాయని అధికార పార్టీ ధీమా వ్యక్తం చేయగా, గతంలో చేసిన అభివృద్ధి తప్ప ఈ రెండు సంవత్సరాలలో అభివృద్ధి శూన్యమని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు, ఇరు పార్టీల వ్యతిరేకత, యువత ప్రోత్సాహంతో తమ పార్టీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని బిజెపి ధీమా వ్యక్తం చేస్తున్నాయి. దేవరకొండ మున్సిపల్ పరిధిలో 20 వార్డులకు గాను వివిధ పార్టీల అభ్యర్థులు, మరియు పది ఇండిపెండెంట్ లతో కలిపి మొత్తం 75 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.చివరికి విజయం ఎవరికి వరిస్తుందో తెలియాలంటే 13 తేదీ వరకు వేచి చూడాల్సిందే..

జనంసాక్షి , దేవరకొండ

## మున్సిపాలిటీల పరిధిలో ఈ నెల 11న సెలవు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కై వినియోగించుకుంటున్న అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, ఇతర పబ్లిక్ బిల్డింగ్స్ అన్నింటికీ పోలింగ్ ముందు రోజైన నేడు, పోలింగ్ రోజైన ఫిబ్రవరి 11న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నెల 11న సూర్యాపేట




మున్సిపాలిటీతో పాటు తిరుమలగిరి, కోదాడ హుజూర్ నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ మున్సిపాలిటీలలో పోలింగ్ నిర్వహణకై వినియోగించుకుంటున్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు, ఇతర భవనాలకు పోలింగ్ ముందు రోజు , పోలింగ్ రోజున రెండు రోజులు స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## కౌంటింగ్ కేంద్రంను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలి

- ప్రతి పోలింగ్ కేంద్రానికి సామాగ్రి డిపాజిట్ చేసే వరకు ఆర్వో లు బాధ్యత వహించాలి..
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, ఓట్ల లెక్కింపు కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



5లో

## ఆహార భద్రత ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలి ..

కల్తీ ఆహార పదార్థాల తయారీదారులపై చర్యలు చేపట్టాలి..

హోటల్, రెస్టారెంట్ యజమానులకు శిక్షణ తరగతులు నిర్వహించాలి..

సరుకుల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలి..

**మణుగూరు, ఫిబ్రవరి 09 (జనంసాక్షి):** జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలని, ప్రజలకు ఆరోగ్యకరమైన, నాణ్యమైన ఆహారం అందేలా అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐ డి ఓ సి కార్యాలయంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి ఆహార భద్రత, సలహా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. జిల్లా మండలం గ్రామాల్లోని కిరాణా దుకాణాలు ,తోపుడు బండ్లు, హోటళ్లు, రెస్టారెంట్లు, ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలు, తయారీ కేంద్రాలు తప్పనిసరిగా ఆహార భద్రత ప్రమాణాలను పాటించాలని స్పష్టం చేశారు. ప్రమాణాలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాల యజమానులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆహార భద్రత తనిఖీ అధికారులను ఆదేశించారు.

**ఫుడ్ లైసెన్స్ తప్పనిసరి:**

ఆహార వ్యాపారం నిర్వహించే ప్రతి దుకాణదారుడికి అవసరమైన లైసెన్సులు తప్పని సరిగా




ఉండాలని, సంబంధిత శిక్షణ కేంద్రాల ద్వారా వారికి ఆహార భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి నెల ఆసుపత్రుల్లో నమోదవుతున్న ఫుడ్ పాయిజన్ కేసులను గుర్తించి, వాటికి గల స్థానిక కారణాలను విశ్లేషించి తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని వైద్య శాఖ అధికారులకు ఆదేశించారు. ఎక్కువగా ఎలాంటి ఆహార పదార్థాల వల్ల ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయో పూర్తి వివరాలతో నివేదిక అందజేయాలని తెలిపారు. మొదటి దశలో జిల్లాలోని 5 అంగన్వాడీ కేంద్రాలు, 5 పాఠశాలలు, 5 ప్రభుత్వ/ప్రైవేట్ వసతి గృహాలను సందర్శించి, ఆహార భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆహార భద్రత అధికారులకు సూచించారు. కల్తీ ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయించే వారిపై ఎలాంటి

మిగతా 2లో

## భూమి ఉన్న బెత్తెడా జాగ కరువే!

- ప్రభుత్వ భవనాలకు స్థలాలు దొరకని వైనం?
- నేటికీ పలు శాఖలు అద్దె భవనాల్లోనే గడుపుతున్న పరిస్థితి!
- రెవెన్యూ శాఖ స్పందిస్తే నిర్మించే దిశగా ప్రయత్నాలు
- దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదంటున్న ప్రజానీకం?




**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 9 (జనంసాక్షి)**

అన్నపురెడ్డిపల్లి మండల ప్రజల సౌలభ్యం, ప్రభుత్వ సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం నూతన మండలాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగానే ఉమ్మడి చంద్రుగొండ మండలం నుంచి 2016 అక్టోబరు 18న అన్నపురెడ్డిపల్లిని కొత్త మండలముగా ఏర్పాటు చేశారు. మండలం ఏర్పడి పదో సంవత్సరం గడుస్తున్నా ప్రభుత్వ స్థలాలు లేవనే సాకుతో కార్యాలయాలకు ఇంతవరకూ సొంత భవనాలు నిర్మించలేదు. ఎంపీడీఓ, తహసీల్దారు, పోలీస్ స్టేషన్ కార్యాలయాలను స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రాంగణం లోని




క్వార్టర్స్లో మహిళా సమాఖ్య మండల కార్యాలయాన్ని అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. దీంతో అక్కడ సరైన వసతులు లేక అధికారులు, సిబ్బందితోపాటు, ప్రజలు నానా ఇబ్బందులు పడు తున్నారు. ఏళ్లు గడుస్తున్నా ఇదే పరిస్థితి నెలకొంది. మండలంలోని గ్రామీణ పశు వైద్యశాలలతోపాటు, ప్రస్తుత కార్యాలయాలన్నీ పూర్తి శిథిలావస్థకు చేరాయి.


మిగతా 2లో

# ఇష్టారాజ్యంగా పంచాయతీ కార్యాలయ నిర్మాణం

## స్థానిక ఇసుకను వాడుతున్న వైనం



**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 9 (జనంసాక్షి)** మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణాన్ని కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నాసిరకంగా నిర్మిస్తున్నారు.తొలుత ఈ భవనాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక కాంట్రాక్టర్ దీని నిర్మాణం చేపట్టి సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నిర్మించి సగంలోనే వదిలేయడంతో గత మూడు,నాలుగు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకొని ఎందుకు పనికి రాకుండా పోయింది.తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత టెండర్లు పిలవడంతో గుత్తేదారు ఈ పనిని 15 లక్షలకు చేజిక్కించుకొని పని ప్రారంభించాడే కానీ నిబంధనల ప్రకారం గోదావరి ఇసుకను మాత్రమే వాడాల్సి ఉండగా,నిబంధనలకు విరుద్ధంగా స్థానికంగా వాగుల నుండి లభ్యమయ్యే ఇసుకను వాడుతున్నాడు.అలానే గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకను సైతం వాడుతూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నాడు.ఈ వాటర్ ట్యాంకర్ గ్రామపంచాయతీ వర్కులకు మాత్రమే వాడాల్సి ఉండగా, అధికారుల నిర్లక్ష్యము అలానే పర్యవేక్షణలోపము తో గుత్తేదారుడు అతను టెండర్ వర్క్ లకు సైతం గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంక్ ని వాడుకొని లబ్ధి పొందుతున్నాడు.ఎస్టిమేట్ ప్రకారం అతని సొంత వాటర్ ట్యాంక్ తో మాత్రమే వాటరింగ్, చేయాల్సి ఉండగా నిబంధనలను తుంగలో తొక్కి ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నాడు,గతంలో కూడా ఈ వాటర్ ట్యాంక్ అధికారుల పర్యవేక్షణ లేక అర్హత లేని డ్రైవర్లు తోలి బోల్తాపడి ధ్వంసమైన సందర్భాలు కూడా ఉన్నాయి.ఏది ఏమైనప్పటికి ప్రజాధనం, ప్రజా సంపద దుర్వినియోగం కాకుండా గ్రామ పంచాయతీ భవనాన్ని అధికారుల పర్యవేక్షణలో నిబంధనల ప్రకారం నాలుగు కాలాలు మన్నేటట్లు,సకాలంలో నిర్మించాలనేది గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు. దీనిపై పిఆర్ఏఈ తన్నీరు శ్రీనివాసరావుని వివరణ కోరగా ప్రభుత్వం సర్టిఫై చేసిన ఇసుక క్వారీ నుంచి మాత్రమే ఇసుకను వాడాలని, స్థానిక వాగుల ఇసుక పనికిరాదని,వాటర్ ట్యాంక్ ఇవ్వటం అనేది గ్రామ పంచాయతీ సెక్రెటరీ, పాలకవర్గం సంబంధించిన విషయమని ఆయన అన్నారు.ఏది ఏమైనా పంచాయితీ భవనం వైపు ఓ సారు సంబధిత అధికారులు దృష్టి సారించి చూడాలని నాణ్యతతో భవన నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.




# భూమి ఉన్న బెత్తెడా జాగ కరువే!

వివిధ పనులతో ఇక్కడికి వచ్చే ప్రజలకు తాగునీరు, కూర్చునేందుకు సరైన వెసులుబాటు, మూత్రశాలలు లేవు. దీంతో మహిళలకు మరింత ఇబ్బందిగా మారింది. దాదాపు 2 వేల మంది విద్యార్థులు, 5 వేల మందికి పైగా జనాభా ఉన్న అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో పీహెచ్సీ కూడా అందుబాటులో లేదు. అత్యవసర సమయాల్లో మండలానికి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న సత్తుపల్లి, కొత్తగూడెం లోని ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ సర్కారు హయాంలోనైనా ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**తాసిల్దార్ వివరణ**

దీనిపై తహసీల్దారు ప్రతాప్ ను జనం సాక్షి వివరణ కోరగా మండల కేంద్రంలో కార్యాలయాలు నిర్మించేందుకు ప్రభుత్వ స్థలాల కోసం వెతుకుతున్నామని, స్థలాల కేటాయింపు పూర్తి చేస్తామని బదులిచ్చారు.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం

## - 48 గంటలు కఠిన ఆంక్షలు




**హాలియా, ఫిబ్రవరి 9 జనంసాక్షి:** మున్సిపల్ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగిసిందని ఎస్ఐ సాయి ప్రశాంత్ తెలిపారు. సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి బుధవారం సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల నిశ్శబ్ద కాలం అమల్లో ఉంటుందని ప్రకటించారు.ఈ సమయంలో ఆదేశాలు కఠినంగా అమల్లో ఉంటాయని హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ తెలిపారు. అన్ని మద్యం దుకాణాలు పూర్తిగా మూసివేయబడతాయని..భారత న్యాయ సంహిత సెక్షన్ 163 ప్రకారం ఆంక్షలు అమల్లో ఉంటాయని.. గుంపులుగా తిరగడం నిషేధం. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తులు, వర్గాలు, కులాలు, మతాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని తెలిపారు. అభ్యంతరకరమైన సందేశాలు, చిత్రాలు, వీడియోలు ప్రచారం చేయడం లేదా పంపించడం నిషేధం అని..ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పై సమీక్ష సమావేశం

**చిలుకూరు, ఫిబ్రవరి 09 (జనంసాక్షి):** మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యా వనరుల కేంద్రంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల విద్యాధికారి ఎం గురవయ్య అధ్యక్షతన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి తహసీల్దార్ రెమిడాల ధ్రువ కుమార్, ఎంపిడీవో గిరిబాబు పాల్గొని వారు మాట్లాడుతూ మార్చి నెలలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 70% మార్కుల తోటి 100% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి జిల్లాలో టాపర్ గా నిలిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థి 70% మార్కులతో విజయం సాధించేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ కరుణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, శివకుమారి, హనుమంతరావు, గౌసుద్దీన్, కృష్ణారెడ్డి లు పాల్గొన్నారు.





# గ్రామ సమైక్య కోసం స్థల దానం

**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 9 (జనంసాక్షి)** గ్రామంలో డ్వాక్రా మహిళలు అందరూ ఒకే చోట కలసి సమావేశం అయ్యేందుకు కావలసిన గ్రామ సమైక్య భవనం నిర్మాణం కోసం గ్రామ పెద్దలు భీమిరెడ్డి కేశవరెడ్డి,వీరవేంకమ్మ దంపతులు చిన్న కుమారుడు కీర్తి శేషులు మల్లారెడ్డి పేరు మీదగా 200 గజాలు స్థలాన్ని దానంగా నర్సాపురం(రాజపురం)గ్రామ సర్పంచ్ నీల,గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో పంచాయితీ కార్యాలయంలో భూ పత్రాలును వెంకటరామిరెడ్డి సర్పంచ్ నీలకు అందజేశారు.మల్లారెడ్డి అన్నయ్య అయిన వెంకటరామిరెడ్డి ప్రోత్సాహంతో గ్రామ సమైక్య కోసం మల్లారెడ్డి భవనంగా నామకరణం చేసే విధంగా వారి కుటుంబ సభ్యులు ఇష్ట పూర్తిగా గ్రామం కోసం స్థలం ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గ్రామ సమైక్య భవనం కోసం స్థలం దానం చేయడం చాలా సంతోషంగా వుందని అన్నారు.తమ్ముడు మల్లారెడ్డి అకాల మరణం చెందడం చాలా బాధాకరం అని ఆయన గుర్తులు చిరకాలం గుర్తు ఉండే విధంగా వుండాలని గ్రామ సమైక్య భవనం మల్లారెడ్డి పేరు ఉండే ఉందిగా 200 గజాలు స్థలాన్ని దానం చేయడం జరిగింది అని అన్నారు. సమైక్య స్థలం దానం చేయడంతో గ్రామ ప్రజలు వారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సురేష్,సీసీ జ్యోతి,గణపతిరెడ్డి,బన్నె చెన్నారావు, వెంకటరెడ్డి, విఓఏ పుల్లూరు వెంకటేశ్వరావు,జున్ను సత్యనారాయణ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలి..

**కల్తీ ఆహార పదార్థాలను అరికట్టాలి:**

సొంత ఆహార పదార్థాల తయారీ దారులను గుర్తించి మార్కెట్లోకి రాకుండా నియంత్రించాలి.సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా రైతులు, వినియోగదారులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని, సేంద్రియ ఉత్పత్తులు, మిల్లెట్స్ ఆధారిత ఆహారాల వినియోగాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. కూరగాయలు, పండ్లు తదితర ఆహార పదార్థాల్లో రసాయనాల సాంద్రతను గుర్తించేందుకు చేపట్టాల్సిన పరీక్షల విధానాలపై అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

**తనిఖీలు చేపట్టాలి:**

హోటళ్ల రెస్టారెంట్ల యజమానులకు ఆహార భద్రత ప్రమాణాలపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ప్రైవేట్ వసతి గృహాలు, ఇతర ఆహారం తయారు చేసే కేంద్రాల్లో ఫుడ్ ఇన్స్పెక్టర్లు విస్తృతంగా నాణ్యత తనిఖీలు చేపట్టాలని తెలిపారు. అలాగే వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న ఆహార పదార్థాలు, వంటకు వినియోగిస్తున్న సరుకుల నాణ్యతను కూడా క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా ఆహార భద్రత అధికారి శరత్, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, మధువరం ఫుడ్ సేఫ్టీ డిసిగ్నేటెడ్ అధికారి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన

**చిలుకూరు, ఫిబ్రవరి 09 (జనంసాక్షి):** మండలంలోని పాలేఅన్నారం సొసైటీ పరిధిలో ఉన్న నారాయణపురం, సీతారామపురం, శీతలతండా, గ్రామ రైతు సోదరుల ఆధ్వర్యంలో యూరియా యాప్ పై అవగావన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పరిది లో ఉన్న గ్రామ సర్పంచ్లు మరియు ఉప సర్పంచ్ లు ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామాలలో మా రైతులకు యూరియా ఇబ్బంది లేకుండా చూడాలి అని అన్నారు. సీతారాంపురం గ్రామ సర్పంచ్ పులగం శైలజ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ సీతారాంపురం గ్రామం లో గోదాం ఏర్పాటు చేసి దాని ద్వారా రైతులకు కావలసిన ఎరువులు మా దగ్గరే ఇవ్వాలని అన్నారు. సీతల తండా గ్రామ సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ శీతలతండా గ్రామ ప్రజలు యూరియా కోసం అనేక ఏండ్లు గా ఇబ్బందులకు గురి అవుతున్నారని వారి యొక్క చిరకాల కోరిక తండాలో గోదాం నిర్మాణం కోసం మన ఎమ్మెల్యే తో మాట్లాడి ఖచ్చితంగా నిర్మాణం చేసి వచ్చే వానాకాలం వరకు అందుబాటులోకి వచ్చే విదంగా చూస్తామన్నారు. పై విషయాలపై సొసైటీ సెక్రటరీ గంధ్ర పూర్ణయ్య స్పందిస్తూ మీ గ్రామాలలో స్థలం కేటాయిస్తే జిల్లా అధికారులతో మాట్లాడి గోదాం నిర్మించే విధంగా కృషి చేస్తామని అన్నారు. రైతులకు కావలసిన ఎరువులను అందుబాటులో ఉంచుతామని అన్నారు. అనంతరం సొసైటీ బ్యాంక్ ఆధ్వర్యంలో మూడు గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్ లకు బ్యాంకు స్టాప్ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు గంధ్ర లింగస్వామి, నునవత్ శకుంతల, గన్న ప్రవీణ్, మూడు గ్రామల పెద్దలు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకుపటిష్ట బందోబస్తు

తెలిపారు.జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన పోలీసు నిఘా ఉందని తెలిపారు.ప్రలోభాల ను నిర్మూలించి ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తున్నామని అన్నారు.ప్రత్యేక నిఘా బృందాలు పని చేస్తున్నాయని,అదనపు ఎస్పీలు, డీఎస్పీల ఆధ్వర్యంలో ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది అప్రమత్తంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని కోరారు. ఐదు మున్సిపాలిటీ కేంద్రాలలో 1250 మంది పోలీస్ సిబ్బందితో రక్షణ బందోబస్తు నిర్వహణకు ప్రణాళిక చేయడం జరిగిందని అన్నారు.ఐదు మున్సిపాలిటీ కేంద్రాలలో 141 వార్డులకు గానూ 372 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరుగుతుండగా, 115 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా మున్సిపాలిటీ కేంద్రాలలో సమస్యాత్మక ప్రాంతాలలో పోలీసు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ఎన్నికల నియమావళి పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధికి అదనపు ఎస్పీ,డీఎస్పీ స్థాయి అధికారి స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారిగా ఉంటారని, అలాగే ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ విధులు నిర్వర్తిస్తుందన్నారు. జిల్లా ఎలక్షన్ సెల్ ద్వారా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు.బందోబస్తు నిర్వహణ మొదలుకుని ఎన్నికల సామాగ్రికి భద్రత కల్పించే వరకు ప్రతి అంశాన్ని ప్రణాళికబద్ధంగా పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సీసీ కెమెరాలను జిల్లా పోలీస్ కార్యాలయం నందు గల సెంట్రల్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి సిసి కెమెరాల నిఘాలో ఉందని తెలిపారు.

**ప్రచార సమయం ముగిశాక ప్రచారం చేయవద్దు..**

సోమవారం సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచార సమయం ముగిస్తుందని,ఎన్నికల ప్రచార సమయం ముగిశాక అభ్యర్థులు ఎవరు కూడా ప్రచారం నిర్వహించకూడదని అన్నారు.నిబంధనలు ఉల్లంఘించి ప్రచారం నిర్వహిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.కేసులు నమోదైతే అభ్యర్థిత్వం కోల్పోతారని తెలిపారు. సోమవారం సాయంత్రం 5 గంటల తర్వాత నుండి ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు సైలెన్స్ డే గా పరిగణించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమయంలో ఓటర్లు గాని వారు స్థానికేతరులు కాలనీలు వార్డులో సంచరించ రాదని, ఉండకూడదని హెచ్చరించారు. ఓటర్ల మనసు గెలిచి ఎన్నికల బరిలో గెలవాలన్నారు.అంతే కానీ ఉచితాలు, బహుమతులు, డబ్బు మద్యం లాంటి వాడితో ఓటర్లను ప్రలోభాలకు గురిచెయవద్దన్నారు. అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

**స్వాధీనం.. బైండోవర్..**

అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిని గుర్తించి 311 కేసుల్లో 450 మందిని ముందస్తుగా బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు.గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో 1488 మందిని బైండోవర్ చేశామన్నారు.ఇవి కొనసాగుతాయని తెలిపారు. ఎవరు కూడా బైండోవర్ నిబంధన ఉల్లంఘించరాదని



పేర్కొన్నారు. బైండోవర్ అంటే సత్ప్రవర్తన కోసం ఇచ్చే హామీ పత్రమని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే అలాంటి వారిని హామీ పూచికత్తు నగదును రూ.5 లక్షల వరకు జరిమనగా వేయడం జరుగుతుందని హెచ్చరించారు. లైసెన్స్ కలిగిన 71 ఆయుధాలను తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. 47 కేసుల్లో రూ.2.80 లక్షల విలువైన 496 లీటర్ల మద్యం సీజ్ చేశామన్నారు.

**ఎన్నికల సామాగ్రికి రక్షణ..**

ఎన్నికల సంఘం సూచించిన నియమ నిబంధన ప్రకారం ఐదు మున్సిపాలిటీ పరిధిలోని ఎన్నికల సామాగ్రికి పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఆయుధ పోలీసుల పహారాలో స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేసి రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే ఎన్నికల సామాగ్రి తరలింపులో ఎన్నికల నిర్వహణ అధికారులతో పాటు రూట్ మొబైల్ సిబ్బంది భద్రతగా ఉంటారని తెలిపారు.

**పోలీసు బందోబస్తు..**

ఐదు మున్సిపాలిటీ కేంద్రాల్లో 1250 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇద్దరు అదనపు ఎస్పీలు, నలుగురు డీఎస్పీలు,12 మంది సీఐలు,50 మంది ఎస్ఐలు, 265 మందిఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్ ,760 మంది కానిస్టేబుల్స్, 152 మంది హోంగార్డ్స్, 90 మంది మహిళా సిబ్బంది,స్పెషల్ పార్టీ టీమ్స్, బాంబ్ స్క్వాడ్ టీమ్స్, ఐదు స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ , ఐదు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ , ప్రతి మున్సిపాలిటీకి 3 ఫ్లయింగ్ స్క్వాడ్ చొప్పున 15 ఫ్లైయింగ్ స్క్వాడ్ విధులను నిర్వర్తించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి మున్సిపాలిటీకి 2 చొప్పున స్టాటస్టికల్ సర్వే లైన్స్ టీమ్స్ ఉంటాయన్నారు.ప్రతి మున్సిపాలిటీకి ఒక మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీమ్ ఉంటుందని తెలిపారు.

## కస్తూరిబాలో మేస్సు ప్రకారం భోజనం అందించాలి : ఎం ఈ ఓ శ్రీనయ్య

### 16 మంది ఉపాధ్యాయులచే స్పెషల్ ఇన్స్పెక్షన్

**హాలియా జనంసాక్షి ఫిబ్రవరి 9**

కస్తూరిబాలో మెస్సు ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈఓ శ్రీనయ్య అన్నారు సోమవారం హాలియా లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిహెచ్ఎం శైలజ ఆధ్వర్యంలో 16 మంది ప్యానల్ పరోక్షంలోఉపాధ్యాయుల పర్యవేక్షణలో పాల్గొని మాట్లాడుతూ ప్రతిరోజు నిత్యం స్టోర్ రూమ్ను పరిశుభ్రంగా ఉంచుకొని విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా టీం లీడర్ జిహెచ్ఎం శైలజ మాట్లాడుతూ తరగతి గదికి వచ్చేటప్పుడు ఉపాధ్యాయుడు పూర్తి సంసిద్ధతతో రావాలని. నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేలా చూడాలని విద్యార్థుల పరిశుభ్రత భద్రత శ్రద్ధతో పని చేయాలని సూచించారు వారి వెంట ఎస్ ఓ ఐమావతి టీం ఉపాధ్యాయుల సభ్యులు కస్తూరిబా ఉపాధ్యాయుల తదితరులు పాల్గొన్నారు.



## ఉపసర్పంచ్ ల సంఘం అధ్యక్షుడిగా గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

చింతలపాలెం(జనంసాక్షి)



చింతలపాలెం మండలంలోని 16 గ్రామ పంచాయతీల ఉపసర్పంచ్ లు అందరు కలిసి మండల ఉపసర్పంచ్ ల సంఘం అధ్యక్షుడిగా (దొండపాడు)గ్రామ ఉపసర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి తోడ్పాడతానని తెలిపారు. ఉపాధ్యక్షురా లిగా సూరంశెట్టి లక్ష్మీ హనుమంతరావు (శోభనాద్రి గూడెం) ,ప్రధాన కార్యనిర్వాహణాధికారిగా రామిశెట్టి హరీష్(వజినేపల్లి),గడ్డం రాజశేఖర్ రెడ్డి (రేబల్లె)లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కార్యవర్గ సభ్యులుగా జంగాల అనంతమ్మ,నరసింహారావు,ఆంజనేయులు ,శివారెడ్డి,శంభి రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది.

## మున్సిపాలిటీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**



ఈ నెల 11,న జరుగు నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా స్థానిక శ్రీ రాచకొండ సీతారామ నరసయ్య టౌన్ హాల్ నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సందర్శించి తగు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలని, లైటింగ్, టాయిలెట్స్, త్రాగునీరు, భోజనం,ఏర్పాట్లు చేయించాలని సిబ్బందిని, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు పోలింగ్ కేంద్రాలకు తరలించుటకు ఎస్కార్ట్ వాహనంతో వెళ్లాలని, బ్యాలెట్ బాక్స్ లు సరిగ్గా ఉన్నాయా లేవో తనిఖీ చేసి సిబ్బందికి ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషర్ సిహెచ్ నాగరాజు, తహసిల్దార్ సైదులు , తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ, పంచాయతీ రికార్డుల పరిశీలన

**నూతనకల్ ఫిబ్రవరి 9( జనంసాక్షి)**

మండల పరిధిలోని కొత్త తండా గ్రామపంచాయతీ రికార్డులు, గ్రామంలో జరుగుతున్న నర్సరీ ఉపాధి పనులను సోమవారం ఎంపీడీవో సునీత ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు నర్సరీ బ్యాగ్ ఫిల్లింగ్ వేగవంతం చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు ఫీడర్ ఛానల్ పనులను పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడుతూ మంచి వేతనం రావాలంటే సమయపాలన పాటించి రోజువారి పనులు పూర్తిచేసుకుని సరాసరి వేతనం పొందాలని ఆమె కూలీలకు సూచించారు గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి, ముఖ్యమైన రికార్డులను పెండింగ్ లేకుండా పూర్తిచేయాలని కార్యదర్శికి సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ శ్రీను నాయక్, ఎంపీఓ శశికళ,పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ సిబ్బంది, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు



ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ తో రైతులకు తప్పని

# యూరియా కష్టాలు..!

- ఆన్లైన్లో కళ్ళు మూసి కళ్ళు తెరిచేలోపు మాయమైతున్న యూరియా బస్తాలు
- పి.ఏ.పల్లి మండలంలో వరి పంట ఎక్కువ..మిర్చి పంట తక్కువ
- చోద్యం చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు
- మిర్చి పంట లేకున్నా సర్టిఫికెట్ ఇస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు



**పి.ఏ.పల్లి, ఫిబ్రవరి 09(జనంసాక్షి)**
నల్గొండ జిల్లా పి.ఏ.పల్లి మండలంలో వరి పంట పండించిన రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు.ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పేరుతో యూరియా కొరకు రైతులకు కష్టాలు తప్పడం లేదు.పి.ఏ.పల్లి మండలంలో వరి పంటకు రైతులకు నీటి కొరత లేదు.కానీ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ లో మిర్చి పంట వేసే రైతులు ఎక్కువ యూరియా వేస్తారు,అనే ఉద్దేశంతో రైతులు చాలామంది మిర్చి పంట ఎంచుకుంటున్నారు.దీని వలన వరి పండించిన రైతులకు యూరియా సకాలంలో దొరకడం లేదు.రైతులు పండించిన పంటకు ఏ పంట పండించినారో ధ్రువీకరణ పత్రం అందాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు రైతు ఏ పంట వేసినారో వారు ఫిజికల్ గా భూమి మీదకి పోకపోవడం వల్ల వారికి తోచింది ఆన్లైన్లో చేస్తున్నారు.పి.ఏ.పల్లి మండల వ్యాప్తంగా రైతులు వ్యవసాయ శాఖ అధికారులను విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు రైతులకు సంబంధించిన భూమిలోకి వెళ్లి ఫిజికల్ గా వారు ఏ పంట వేసినారో, వెయ్యలేదో,దాని బట్టి సకాలంలో రైతులకు అందించాల్సిన యూరియాను మండల వ్యాప్తంగా రైతులకు సకాలంలో అందించాల్సిందిగా పలు రైతులు కోరుతున్నారు.



## కృషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

మేళ్లచెరువు (జనం సాక్షి )
సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో ఉన్నటువంటి అన్ని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో పదవ తరగతి విద్యార్థులకు సుమారు 35 వేల రూపాయల విధవ కలిగిన స్టడీ మెటీరియల్ను కృషి ఫౌండేషన్ చైర్మన్ పోశం నర్సిరెడ్డి గారి తండ్రి పోశం వెంకట్ రెడ్డి అందించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పోశం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఏదైనా సాధించాలంటే విద్య ద్వారానే సాధించవచ్చునని కావున ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదువుకొని ఉన్నత కృషి ఫౌండేషన్ లక్ష్యాలను అధిరోహించి పుట్టిన ఊరికి మనము చదువుతున్న పాఠశాలకు భవిష్యత్తులో సహాయ సహకారాలు అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు మండల ఇన్చార్జి ఎంఈఓ వెంకటరెడ్డి ఉపాధ్యాయులు నారపరెడ్డి కృషి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు రమేష్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు కార్యక్రమం




**చింతలపాలెం(జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా, చింతలపాలెం మండలం ,దొండపాడు గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మనోజ్ మాట్లాడుతూ రైతులకు పంట రుణాలు తక్కువ వడ్డీతో ఇస్తున్నా మని వారు సకాలంలో (సంవత్సరంలోపు) చెల్లించినట్లయితే చెల్లించిన రైతులకు కేంద్ర ప్రభుత్వం నుండి సబ్సిడీ వస్తుందని డ్వాక్రా సంఘాలు రుణాలు తీసుకొని సకాలంలో కట్టాలని అలాగే ముద్ర లోన్లు,హౌసింగ్ లోన్లు, ప్రధానమంత్రి జీవనజ్యోతి,ప్రధాన మంత్రి సురక్ష బీమా,ప్రధానమంత్రి అటల్ వాజ్ పెయి పెన్షన్ పథకం,ఎస్.బి.ఐ జనరల్ ఇన్సూరెన్స్, ఎస్.బి.ఐ హెల్త్ ఇన్సూరెన్స్ లను గురించి ప్రజలకు వివరించారు, అలాగే ఈ సదస్సులో కళాజాత విభూది శ్రీనివాస రాజు, ఏడుకొండలు ప్రజలకు బుర్రకథ రూపంలో వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొండా వీరారెడ్డి, గోపిరెడ్డి పుల్లా రెడ్డి మరియు బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్,బ్యాంకు సిబ్బంది,కష్టమర్లు పాల్గొన్నారు.

# హామీ నెరవేర్చిన సర్పంచ్

## బద్దం కరుణ శ్రీ పవన్ కుమార్ రెడ్డి

**వలిగొండ మండలం ఫిబ్రవరి 09 (జనంసాక్షి)**
వలిగొండ మండలంలోని పైల్వాన్ పురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు. గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం సోమవారం ఏర్పాటుచేసి గ్రామంలో కంటి సమస్యలు బాధపడుతున్న వారికి విముక్తి కల్పించారు. ఇలాంటి అవకాశం కల్పించినందుకు గ్రామస్తులు సర్పంచ్ కృతజ్ఞత తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రథమ కర్తవ్యం అని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి,గ్రామ కార్యదర్శి స్నేహలత, వైద్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు,

## పెన్సిల్, చిన్నపిల్లలకు బిస్కెట్లు, పంపిణీ

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా టేకులసోమారం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్, చిన్నపిల్లలకు బిస్కెట్లు, పంపిణీ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేగూరి మల్లేశం

భువనగిరి, ఫిబ్రవరి 9 (జనం సాక్షి)
భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా టేకులసోమారం గల ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్, చిన్నపిల్లలకు బిస్కెట్లు, పంపిణీ చేయడం జరిగింది..కుంభం అభిమానులు మాట్లాడుతూ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలిచిన రెండు సంవత్సరాల వ్యవధిలో భువనగిరి నియోజకవర్గాన్ని బునాది గాని కాల్వ ద్వారా చెరువులను నింపుతూ గ్రామాలను స్వస్యశ్యామలం చేస్తూ పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూ నియోజకవర్గ గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారు. అని కొనియాడారు, అదేవిధంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయురారోగ్యా లతో అష్ట ఐశ్వర్యాలతో భగవంతుని కృపతో ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు త్వరలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని క్యాబినెట్ లో మంత్రిగా చూడాలి అని కోరుకున్నారు..ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నారగోని పాండు, నారగోని రాములు, చేగూరి యాదయ్య, చేగూరి అజయ్, పల్లె లింగ స్వామి, సురేష్,మోహన్, వెంకటేష్, బాలక్రిష్ణ, నారగోని మురళి, సురేష్, మురళి,బాలక్రిష్ణ, సూరి బాబు, వినయ్, అనిల్, ఉదయ్, సమీర్,మణి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, చేగూరి మల్లేషన్న టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ అఫ్ ఇండియా ( ఐ.హెచ్.ఆర్.సి.ఐ, )భువనగిరి జిల్లా నూతన శాఖ కార్యాలయ ప్రారంభోత్సవం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుకూటపు చంద్రశేఖర్





**భువనగిరి, ఫిబ్రవరి 9(జనం సాక్షి)**
ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ అఫ్ ఇండియా ( ఐ.హెచ్.ఆర్.సి.ఐ, )భువనగిరి జిల్లా నూతన శాఖ కార్యాలయ ప్రారంభోత్సవం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుకూటపు చంద్రశేఖర్ అధ్యక్షతన ఘనంగా జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పాల్గొనీ సభ్యులనుద్దేశించి హ్యూమన్ రైట్స్ గురించి వివరించడం జరిగినది. అతిథులుగా భువనగిరి రెవిన్యూ డివిజన్ అధికారి కృష్ణ రెడ్డి , భువనగిరి మండల అధికారి అంజి రెడ్డి , మరియు జాతీయ అధ్యక్షులు కటకం శ్రీనివాస్ విచ్చేసి తమ తమ సందేశాలను వివరించారు, నూతనంగా పదవి భాధ్యతలు స్వీకరించిన జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల రమేష్, బిజ్జాల మహేశ్, తాటిపల్లి రవీందర్,మరియు జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ఇటికల లావణ్య , జిల్లా కార్యదర్శి జి. చిన్న అంజయ్య కీ, సంయుక్త కార్యదర్శి గా ఎండీ మజహర్ కీ,సుగ్గుల చంద్రశేఖర్ కీ, జిల్లా న్యాయ సలహాదారు షా మహమ్మద్ ఆఫ్జల్ బియా బాని కీ, ఆత్మకూరు మండల అధ్యక్షులు కొడిమల్ల సత్యనారాయణ కీ ముఖ్య అతిథి చేతుల మీదుగా నియమావక పత్రాలను గుర్తింపు కార్డు,బ్యాడ్జ్ లను అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో జాతీయ ప్రధాన కార్యదర్శి కాల్వ వీరేందర్, జాతీయ కోశాధికారి సరాఫ్ రజనీష్ , జాతీయ అడిషనల్ కోశాధికారి సరాఫ్ తులసి, జాతీయ సాంస్కృతిక కమిటీ చైర్మన్ పూనమ్ శైలంద్ర గుజరాతి , దక్షిణ భారత అధ్యక్షులు సూరిశెట్టి శివకుమార్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగల విజయభాస్కర్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వాడకట్టు శ్రీకాంత్ , ప్రధాన కార్యదర్శి అయితా భాస్కర్ ,తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలు సూరిశెట్టి దుర్గా భవాని , రాష్ట్ర మీడియా కమిటీ చైర్మన్ సామ శ్రీధర్ , జాతీయ రాజకీయ కమిటీ చైర్మన్ శ్రీ వీరబొమ్మ రమేష్ గ, తదితరులు పాల్గొన్నారు.



## చింతకుంట గిరిజనులు ఐటీడీఏ ఏఎస్ఓ కు వినతి పత్రం అందజేత

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 09 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మోతే గ్రామపంచాయతీ చింతకుంట గ్రామానికి మౌలిక వసతులు కల్పించాలని ఆ గ్రామానికి చెందిన గిరిజనులు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయ ఏఎస్ఓ కు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో సుమారు 35 సంవత్సరాలుగా జీవిస్తున్న గిరిజనులకు సరైన మౌలిక వసతులు లేని కారణంతో గత కొంతకాలంగా భద్రాచల పట్టణంలో ఉన్న ఐటీడీఏ అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఇప్పటివరకు ఆదివాసి గిరిజనులకు ఎటువంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో ఆవేదన చెందిన చింతకుంట గిరిజనులు సోమవారం మరోసారి మౌలిక వసతుల కల్పనకు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా వారికి ఉన్న కీలకమైన సమస్యలు, గిరిజన కుటుంబానికి చెందిన పిల్లలు చదువుకు అంగన్వాడి సెంటర్ నిర్మించాలని, అంగన్వాడి సెంటర్ ఉన్నట్లయితే స్త్రీలు గర్భిణిగా ఉన్న సమయంలో వారు తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించేవారని, సరైన అవగాహన లేక గర్భిణీలు ఇబ్బందులు పడుతున్నారని, మోతె గ్రామం నుండి చింతకుంట రెండు కిలోమీటర్లు ఉంటుందని, సరైన మార్గం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అధికారులు స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని అధికారులకు తెలియజేశారు. న్యాయబద్ధంగా గిరిజనులకు అందించాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలని చింతకుంట గ్రామంలో నివసించే 37 కుటుంబాలకు చెందిన 148 మంది గిరిజనులు ఆవేదన చెందుతున్నారని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి చింతకుంట గిరిజనులు వినతి పత్రం సమర్పించారు.

## పోచంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**○సంక్షేమ పథకాలే విజయానికి పునాది ○కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు○ చేనేతలు, మహిళలకు ప్రత్యేక పథకాలు○మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ○పోచంపల్లిని ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చిదిద్దుతాం ○ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 9 (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఖాయమని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే వారికి విజయాన్ని అందిస్తాయని



ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నేరుగా పేదలకు మేలు చేస్తున్నాయని అన్నారు. చేనేతలకు లక్ష రూపాయల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం వంటి పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి వార్డులో మౌలిక వసతులను బలోపేతం చేసి పోచంపల్లిని ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, అభ్యర్థుల విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు, అభ్యర్థులు గుండ్ల నవనీత, కొండమడుగు ఎల్లస్వామి, రావుల జంగయ్య, నల్ల నాగేశ్వర్, బాత్క శంకర్, గంజి జయమ్మ, మంగళపల్లి లావణ్య, దేవరాయ కుమార్, భోగ భానుమతి, కొయ్యడ రజిని శ్రీనివాస్, కుడికాల రామానర్సింహ, సురేపల్లి రాధిక, నాయకులు భారత లవకుమార్, పాక మల్లేష్ యాదవ్, కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నర్సింహా రెడ్డి, తడక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రంను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలి

**○ప్రతి పోలింగ్ కేంద్రానికి సామాగ్రి డిపాజిట్ చేసే వరకు ఆర్వో లు బాధ్యత వహించాలి..**

**○ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, ఓట్ల లెక్కింపు కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం రూరల్ ఫిబ్రవరి 09 (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికలను పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను అధికారులు పకడ్బందీగా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఫిబ్రవరి 11న జిల్లాలో ఐదు మున్సిపాలిటీ లలో నిర్వహించే మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్, పెద్దతండాలోని ప్రియదర్శని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ సెంటర్ల లను కలెక్టర్ అనుదీప్ తిరుగుతూ క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిబ్రవరి 10న ఎన్నికల సిబ్బందికి అందించే సామాగ్రి పంపిణీకి ముందస్తు ప్రక్రియనుపై దిశానిర్దేశం చేశారు. పోలింగ్ సామాగ్రిని, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పూర్తి సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, బ్యాలెట్ బాక్స్, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, పోలింగ్ రోజున ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునేలా విధంగా వాహనాల ఏర్పాట్లుతో రూట్ ఆఫీసర్లు భాద్యత వహించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ నిర్ణీత సమయానికి పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకుంటూ, సమయానికి అనుగుణంగా సిబ్బందికి భోజనం ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, పెద్ద మున్సిపాలిటీ అయిన ఏదులాపురం నందు ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమైనదని, ప్రతీ అంశం పైన క్షుణ్ణంగా అవగాహన చేసుకొని విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బ్యాక్స్ సీలింగ్, స్టాంగ్ రూం సెంటర్ కు తరలింపు తదితర అంశాల మీద పూర్తి అవగాహన ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు వారికి ఏర్పాటు చేసిన చోటనే ఉండేలాగా చర్యలు చేపట్టాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు పెద్ద వాహనాలు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేయాలని, అక్కడ అవసరమైన సదుపాయాలు భోజనం, పోలింగ్ సిబ్బందికి సునాయసంగా తెలిసేలా సైన్ బోర్డ్స్, వాహనాల పార్కింగ్ అవసరమైన స్థలం ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది విధులకు హాజరయ్యే విధంగా రిటర్నింగ్



అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. స్టాంగ్ రూం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఉండాలని, కౌంటింగ్ కేంద్రాల వద్ద నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ బృందాలు చేరుకున్నాయో లేదో రిటర్నింగ్ అధికారి చెక్ చేయాలని, సరైన సమయానికి చేరుకునేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కు ముందురోజు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం రిటర్నింగ్ అధికారి నవీన్ బాబు, ఖమ్మం రూరల్ తహసీల్దారు రాంప్రసాద్, ఎంపీడివో లు సురేందర్, ఎర్రయ్య, మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, ప్రియదర్శిని కళాశాల యాజమాన్యం నవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ కార్మికుల మెడకు ఉరితాళ్ళు

**12న జరిగే సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలి**

**సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**

రామన్నపేట, ఫిబ్రవరి 9 (జనంసాక్షి):

కార్మికుల మెడలకు ఉరితాడులా మారిన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ఈ నెల 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక లోకమంతా పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. సమ్మె జయప్రదం కోరుతూ రామన్నపేట సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లేశం హాజరై మాట్లాడుతూ.. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కార్డులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తక్కువ వేగతనంతో ఎక్కువ పని చేయించుకుని వారానికి 72 గంటల పనిని ముందుకు తీసుకొస్తూ హక్కులు అణిచివేయ బడుతున్నాయాన్నారు. అన్ని రంగాల కార్మికులు 12న జరిగే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షుడు జరిగిన ఈ సదస్సులో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల బిక్షం, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వంగాల మారయ్య, ట్రాన్స్ పోర్ట్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షుడు పల్లె సత్యం,జినుక లింగయ్య,గోగు మహేష్, చిత్ర కంటి శోభ, పుట్టల నాగరాజు,నల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి అభ్యర్థులను గెలిపించండి

**రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్**

**వలిగొండ మండలం ఫిబ్రవరి 09 (జనంసాక్షి)**

బిజెపి బలపరిచిన అభ్యర్థులను కౌన్సిలర్ గా గెలిపించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు ఏలే చంద్రశేఖర్ కోరారు. భువనగిరి పట్టణంలో సోమవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ ప్రభుత్వాలు ప్రవేశపెడుతుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**షిలోహు మినిస్ట్రీస్ దైవజనులు దేవకుమార్**

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 9 (జనంసాక్షి):**

కొండమల్లేపల్లి పట్టణ, పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు నేడు ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ వారి ద్వారా షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని షిలోహు మినిస్ట్రీస్ దైవజనులు దేవకుమార్ అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషికి సంపద కన్నా ఆరోగ్యం ఎంతో ముఖ్యమని ఆరోగ్యం పట్ల ప్రజలందరూ ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద మధ్యతరగతి ప్రజలు అనారోగ్య కారణాలతో పట్టణాల్లోని పెద్ద ఆస్పత్రులకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోకూడదని ఉద్దేశంతో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ వారి ద్వారా షిలోహు మినిస్ట్రీస్ ప్రార్థనా మందిర ప్రాంగణంలో నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడునన్నారు. ఉచిత వైద్య శిబిరంలో రక్త పరీక్షలు, దంత పరీక్షలు, బీపీ, షుగర్, ఎక్స్ రే, ఈసీజీ, అర్హులైన వారికి ఉచిత కళ్ళజోడులు, గర్భిణీ స్త్రీలు, పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించబడునన్నారు. పరీక్షల అనంతరం వైద్య నిపుణులచే ఉచిత మందులు ఇవ్వబడును అని అన్నారు. పూర్తి వివరాలకు 9948583108, 9908345 375, 9441913267 ఫోన్ నెంబర్లపై సంప్రదించాలని దైవజనులు దేవకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# అభివృద్ధి కోసమే ఓటేయండి

## సంకుల స్వరూపారాణి యాదవ్



**అశ్వరావుపేట,ఫిబ్రవరి 9 (జనంసాక్షి):**
అధికార పార్టీని చూసి కాకుండా అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని తనను గెలిపించాలని అశ్వరావుపేట మండలం మున్సిపాలిటీ 13వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి సంకుల స్వరూపారాణి యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పాలనలో యాదవ జాతికి దక్కని గుర్తింపు,గౌరవం బీఆర్ఎస్ ప్రభుత్వంలో లభించిందని ఆమె పేర్కొన్నారు.తన గెలుపు వ్యక్తిగతం కాదని,యాదవ జాతి గెలుపు కోసం సాగుతున్న పోరాటమని తెలిపారు.తాను ప్రజల మధ్యే నివసిస్తూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని,మాటలకే పరిమితం కాకుండా అభివృద్ధి కోసం ముందుకు వచ్చానన్నారు.అధికారాన్ని చూసి దాసోహం అవాలా?లేక జాతి ఐక్యతను చాటాలా?అన్నది ప్రజల నిర్ణయమేనని అన్నారు.గ్రామ అభివృద్ధి కోసం తాను 99 అడుగులు ముందుకు వేసానని,ప్రజల ఒక్కో ఓటుతో వందో అడుగు పూర్తవుతుందని ఆమె వ్యాఖ్యానించారు. పార్టీ అతీతంగా యాదవ బిడ్డగా తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో స్కూల్ అసిస్టెంట్ కు తీవ్రగాయాలు



**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 09 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని జింకల గూడెం క్రషర్ మిల్లు సమీపంలో సోమవారం ద్విచక్రవాహనం ట్రాక్టర్ ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రమైన బూర్గంపహాడ్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ప్రకాష్ రావు విధుల నిమిత్తం పాల్వంచ నుంచి ద్విచక్రవాహనంపై బూర్గంపహాడ్ వస్తున్నారు. ఇదే క్రమంలో మోరంపల్లి బంజర వైపు నుంచి వెళ్తున్న ట్రాక్టర్ ఎదురుగా వస్తున్న ప్రకాశ్రరావు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రకాష్ రావు తల, చేతులు, కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని స్థానికులు మోరంపల్లి బంజర్ పీహెచ్సీకి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలించారు.



# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## -వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట (జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.సోమవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు.సూర్యాపేట మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు.సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఎండీ.అంజద్ అలీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ పతి దీదీ రిజిస్టర్ పై వివోఏ సీసీ ఆపరేటర్ లకు శిక్షణ

## డిపిఎం మోహన్ రెడ్డి , సీసీ సురేందర్

**మాడుగులపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 9 జనం సాక్షి :**
మాడుగులపల్లి మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మొదటి రోజు మాడుగులపల్లి,వేములపల్లి మండలాల వివోఏ సీసీ ఆపరేటర్ లకు లక్పతి దీదీ రిజిస్టర్ పై ఉమ్మడి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.రెండు మండలాల సిబ్బందికి జిల్లా నుంచి టిఓటి టీం శిక్షణను అందించారు.రెండవ రోజు ఎవరి మండలాలలో వారు వర్క్ షాప్ లో నిర్వహిస్తారని.స్వయం సహాయక సంఘాలలో ని మహిళలకు సమస్యలకు ఆదాయం మిగులు ఆదాయం లక్ష రూపాయలు చేయుటకు జీవన పాదన అభివృద్ధి చేసి పదవి ఆదాయ కార్యక్రమాలను రూపొందించి వారితో ఆర్థిక అక్షరాస్యత ను పెంపొందించటమే లాక్ పతి దీదీ కార్యక్రమ ఉద్దేశ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిఓటి టీం డిపిఎం మోహన్ రెడ్డి ,ఇంచార్జి డిపిఎం సోమయ్య, సీసీ సురేందర్,రెండు మండలాల ఏపిఎం లు , సీసీ లు, వివోఏ లు ఆపరేటర్ లు పాల్గొన్నారు.





## పెంచికల పహాడ్ గ్రామంలో

# ఉచిత వైద్యం శిబిరము

**భువనగిరి రూరల్, ఫిబ్రవరి 9(జనంసాక్షి)**
భువనగిరి మండలం పెంచికల్పహాడ్ గ్రామంలో ఉచిత వైద్యం శిబిరము నిర్వహించినారు. ఈ క్యాంపులో 200 మందికి ఎక్కువగా పాల్గొని డాక్టర్ల సూచనల మేరకు రక్త పరీక్ష, బీపీ, ఎక్స్రే, కండ్ల జోడు వారి వారి అవసరతలను బట్టి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. డైరెక్టర్ జంగా జయరాజు మెడికల్ బృందం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పెంచికలపాడు గ్రామ సర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి, ఉప సర్పంచ్ నరసింహ రావు, సెక్రెటరీ నరసింహులు, వార్డ్ మెంబర్స్, గ్రామ పెద్దలు, ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏషియన్ ఇండియన్ మినిస్ట్రీస్ రెవరెండ్ సామ్యూల్ అండ్ బందెల డైరెక్టర్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయంతో మరియు హ్యాండ్ ఆఫ్ ఆధ్వర్యంలో మరియు విజయం ఆధ్వర్యంలో క్యాంప్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో స్థానికులు ప్రజాప్రతినిధులు, పాస్టర్లు జాన్ ప్రసాద్, దినకర్, జాన్సన్, సిలివేరి ఏసు మరియు మహేష్ మరియు హైదరాబాద్ నుండిడాక్టర్ల బృందం టెక్నీషియన్ పాల్గొన్నారు. సహాయకులుగా సామ్యూల్, సువర్ణ ప్రేమ ఎబినేజర్ ప్రభు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గోపూజ, అన్నప్రసాద వితరణ

**మేళ్లచెరువు( జనంసాక్షి న్యూస్)**
మేళ్లచెరువులోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి క్షేత్రంలో సోమవారం పర్వదిన సందర్భంగా, స్వామివారికి పలు రకాల పూజాది కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి.పూజాది కార్యక్రమాలు అనంతరం గోపూజ మహోత్సవం, భక్తుల మధ్య కన్నుల పండుగలా జరిగింది. స్థానిక మై హోమ్ సిమెంట్ పరిశ్రమకు చెందిన కస్తూరి శశికాంత్,పద్మజ, సుహాస్, అంజన శ్రీ,వారి ద్రవ్య సహకారంతో అన్నప్రాసద వితరణ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్.శంబిరెడ్డి ఉత్సవ కమిటీ చైర్మన్ పెండ్లి లచ్చయ్య, మేళ్లచెరువు తహసిల్దార్ రాజేందర్ రెడ్డి, మేళ్లచెరువు ఎస్ఐ పరమేష్, ఉత్సవ కమిటీ సభ్యులు వరగాని నాగరాజు,బీసం రామ సైదులు, కందుల రాజారావు,ముడెం శ్రీనివాస్ రెడ్డి,బారెడ్డి వెంకటరెడ్డి, ముడెం అంజిరెడ్డి, వేముల వెంకట్ నారాయణ, సంగెపు రామకృష్ణ,బేతా రవీందర్ రెడ్డి, చిన్నపంగు దేవమని, అర్చకులు కే విష్ణువర్ధన్ శర్మ, కే ధనుంజయ శర్మ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత సహాయక పరికరాలు

## దరఖాస్తులకు ఆహ్వానం : జిల్లా సంక్షేమ అధికారి డా. వేల్పుల విజేత



**ఖమ్మం , జనవరి 09 (జనంసాక్షి):**
ఖమ్మం జిల్లాలోని దృష్టి లోపం, వినికిడి లోపం గల దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళా, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా 2024?25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన టార్గెట్ పూర్తి కాని ఉచిత సహాయక పరికరాల పంపిణీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి డా. వేల్పుల విజేత తెలిపారు.

**అందించనున్న పరికరాలు -**

**అర్హతలు :**

**హైఎండ్ ల్యాప్‌టాప్‌లు:**
దృష్టి లోపం, వినికిడి లోపం, లోకో మోటర్ వైకల్యం గల పీజీ / టెక్నికల్ / ప్రొఫెషనల్ డిగ్రీలు చదువుతున్న విద్యార్థులకు. క్రమం తప్పకుండా తరగతులకు హాజరు తప్పనిసరి.

**ట్యాబ్‌లు:**
దృష్టి లోపం మరియు వినికిడి లోపం గల ఇంటర్మీడియట్ / తత్సమాన కోర్సులు చదువుతున్న విద్యార్థులు అర్హులు .

**ల్యాప్‌టాప్‌లు:**
దృష్టి లోపం మరియు వినికిడి లోపం గల డిగ్రీ / తత్సమాన కోర్సులు చదువుతున్న విద్యార్థులు అర్హులు

కావున ఖమ్మం జిల్లాలోని అర్హులైన దృష్టి లోపం, వినికిడి లోపం గల దివ్యాంగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని https://tsobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

**దరఖాస్తుల చివరి తేదీ : 10-02-2026.**

వచ్చిన దరఖాస్తులను జిల్లా ఎంపిక కమిటీ పరిశీలించి అర్హులను ఎంపిక చేసి, నియమ నిబంధనల ప్రకారం ఉచితంగా సహాయక పరికరాలను పంపిణీ చేస్తామని ఇతర వివరాల కోసం ఖమ్మం ఐడీఓసీ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని జిల్లా సంక్షేమ అధికారి డా. వేల్పుల విజేత తెలిపారు.